


18వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





శుక్రవారం 7 మార్చి 2025 పేజీలు 10


## ఈస్ట్ జోన్ డిసిపి

# కార్యాలయం ప్రారంభం

### మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ఈస్ట్ జోన్ డి.సి.పి. కార్యాలయాన్ని గురువారం ఉదయం రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ విచ్చేసి,లాం ఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈస్ట్‌జోన్ డి.సి.పి. భవన నిర్మాణానికి కృషి చేసిన వారందరికి ప్రత్యేకంగా అభినం దనలు తెలియజేస్తున్నట్లు,ఫైర్ స్టేషన్, రిజిస్ట్రేషన్, అం బర్‌పేట్ మండల కార్యాల యంకు ప్రభు త్వం స్థలం చూపిస్తే,కేటా యించడానికి సిద్ధంగా ఉన్నామని,ప్రజలతో పోలీసుల సంబంధాలు బాగుండాలన్నదే ప్రభుత్వ

మిగతా 2లో

# కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

### పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కార్యాలయం ను కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ కార్యాలయం లో కాలనీ సమస్యలు పరిష్కరించుకోవడానికి , చిన్న సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎంతగానో దోహదప డుతుంది అని అన్నారు . అదేవిధంగా హెచ్ఎం టి శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని,కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయి అని అన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అ ందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ ,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. శాతవాహన కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రత్నప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబు రావు, జనరల్ సెక్రెటరీ యాదిరెడ్డి, జాయింట్ సెక్రటరీ సివిఆర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ(స్పోర్ట్, కల్చరల్) రమానాథం, శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు చీఫ్ ప్యాటర్న్ రామకోటేశ్వరరావు, మెంబర్లు బాబు రావు, యాదిరెడ్డి, రాజు, హన్మంత రాజు నాయకులు ప్రసాద్, పోతుల రాజేందర్, దేవేందర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిల్ట్ కార్టింగ్ వాహనాల యజమానులతో సమావేశం

### ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి పరిధిలో పనిచేస్తున్న సిల్ట్ కార్టింగ్ వాహనాల యజమానులతో ఎండీ అశోక్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. 180 రోజుల స్పెషల్ డ్రైవ్ లో సిల్ట్ కార్టింగ్ వాహనాలది కీలక పాత్ర అన్నారు. సెక్షన్ లో నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు. అధికారులు ఏ సమయంలో ఫోన్ చేసినా అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజలకు మీపై మంచి అభిప్రాయం ఏర్పడేలా కష్టపడాలని తెలిపారు. ఈ వాహనాల వల్లే మీ కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. అందుకు కృాఎతజ్ఞతగా కష్టపడి పనిచేసి ప్రజలకు మంచి సేవలు అందించాలని పేర్కొన్నారు. బోర్డులో ఎవరికీ లేని విధంగా వాహనాల బిల్లులు సమయానికి చెల్లిస్తు న్నట్లు చెప్పారు. ఆధునిక టెక్నాలజీతో వాహనాల కదలికలను తాను ఎప్పటికప్పుడు డ్యాష్ బోర్డులో గమనిస్తున్నట్లు చెప్పారు. ఏ రోజుకారోజు సిల్ట్ తీసేయాలని ఆదేశించారు. ఎవరైనా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం వాహనాల యజమా నులు పలు సమస్యల్ని ఎండీకి తెలుపగా.. ఆయన వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సిల్ట్ కార్టింగ్ యజమానులు ఎండీ అశోక్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్-1 అమరేందర్ రెడ్డి, వాహనాల యజమానులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
శుక్రవారం
7 మార్చి 2025

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ పిహెచ్ఎన్ఐసిహెచ్ఓస్ ఫిమేల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ పిహెచ్ఎన్ఐసిహెచ్ఓస్ ఫిమేల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం గురువారం కోఠిలోని డి.ఎం.ఈ. క్యాంపస్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పాత మహలమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రమాదేవి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గంతోపాటు రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు,మహిళా సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా మహిళా ఉద్యోగులు ఏదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై విస్తృతంగా చర్చా జరిగింది. అనంతరం పలు తీర్మాణాలను సమావేశంలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించారు. కాంట్రాక్టు,ఈ.సి.,ఆవుట్ సోర్సింగ్ ఉద్యోగులు శ్రమ దోపిడికి గురిఅవుతున్నారని,ఉద్యోగులకు జీరో పేమెంట్,క్యాష్‌లెస్ హల్త్ కార్డ్స్ విడుదల చేయాలని,ఏ.ఎన్.యం.లకు ఇచ్చిన నోటి ఫికేషన్‌ద్వారా గత నెలలో పరీక్ష రాసిన వారికి వెంటనే ఉద్యోగ ఉత్తర్వులు జారీ చేయాలని, ఏ.ఎన్.ఎం.లతో ఆన్‌లైన్ పనులు చేయిస్తున్నారని,నెలవారి జీతాలు నెలవారిగా రాకపోయిన ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ ఖర్చులు భరిస్తూ సకాలంలో ప్రభుత్వంకు రిపోర్ట్స్ అందజేస్తూ వెట్టి చాకిరికి గురిఅవుతున్నామని,గత మూడు నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని,ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18వేలు చేయాలని,గత 2008నుంచి ఏ.ఎన్.ఎం.లకు రెగ్యూలర్ ఉద్యోగులకు లేడి హెల్త్ విజిటర్ ట్రైనింగ్ ఆపి తక్షణమే దానిని పునరుద్ధరించాలని,ఆర్థిక శాఖలో ఈ-కుబేర్‌లో పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని,పెండింగ్ 4 డి.ఏ.లను విడుదల చేయాలని,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,డి.పి.సి.విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండవ పి.ఆర్.సి.ని అమలు చేయాలని,317 జి.వో.ద్వారా నష్టపోయిన వారికి తగిన న్యాయం చేయాలని,పదవి విరమణ పొందిన వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌ను క్యాష్ రూపంలో చెల్లించాలని,ప్రతి నెల వెయ్యికోట్ల అవసరం ఉన్న ఉద్యోగుల బిల్లుల చెల్లింపులను కేవలం రూ.300 కోట్లకు కుదించడం ఏమాత్రం సమంజసం కాదంటూ రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించిందని,ఇట్టి తీర్మానాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిగారిని కల్సి వినతిపత్రాన్ని అందజేస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పాత మహలమ్మ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రమాదేవి,కోశాధికారి బి. సక్కుబాయిలు తెలిపారు. ఈ సమావేశంలో పాధ్యక్షులు కె. ప్రమీలా,ఎన్. మల్లేశ్వరి,పద్మావతి, భాగ్యలక్ష్మి,వసంత,ప్రభావతి,రాజంణి,ఉమా మహేశ్వరి, ఖుర్షీదా బేగం,పైడి విజయ,కార్యవర్గ కమిటీ సభ్యులు జాయింట్ సెక్రెటరి,కరస్పాండెంట్ సెక్రెటరిలు,పబ్లిసిటీ సెక్రెటరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చేతి వ్రాత పోటీల్లో 180 అవార్డులను సాధించిన విద్యాశ్రీ హైస్కూల్ విద్యార్థులు



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః చేతి వ్రాత రాష్ట్ర స్థాయి పోటీల్లో జియాగూడలోని విద్యాశ్రీ హైస్కూల్ విద్యార్థులుఉ 180 అవార్డులను అందుకున్నారని,ఈ అవార్డులు తమ పాఠశాలకే ఎంతో గర్వంగా నిలిచిందని విద్యాశ్రీ పాఠశాల చైర్మన్ శ్యామ్ వేరా తెలిపారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పూర్తి వివరాలను వెల్లడించారు. ఇటీవల అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో, వివిధ స్కూళ్ళనుంచి సుమారు 12వేల మంది విద్యార్థులు చేతి వ్రాత పోటీలో పాల్గొన్నారని ఆయన చెప్పారు. ఈ పోటీలో 180 మంది విద్యార్థులు గెలిచారని,వీరందరికి ఈనెల 8వ తేదిన మధ్యాహ్నం 2.00 గంటలకు స్కూల్ ఆడిటోరియంలో అక్షర్ హ్యాండ్‌రైటింగ్ అకాడమి వారి తరపున సర్టిఫికేట్లు, మెడల్స్‌లను బహకరిస్తారని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునావర్,కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ నాయకుడు కిరణ్ తదితరులు పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు.


## ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : చలసాని భారతి ఆధ్వర్యంలో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ పదోవ వార్షికోత్సవ వేడుకలతో పాటు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్ చలసాని భారతి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిజాంపేట్ సప్తపది గార్డెన్స్ నందు నేడు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీమతి నిజాంపేట్ కార్యక్రమం, గేమ్స్, గ్రౌండ్ తంబోలా అలాగే మహిళలకు ఉచిత ఆరోగ్య, క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ ఉచితంగా పాల్గొని విజయవంతం చేయాలని చలసాని భారతి కోరారు.

# ఈస్ట్ జోన్ డిసిపి కార్యాలయం ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి :**విధానమని, పోలీసులు హైదరాబాద్ బ్రాండ్ ఈమేజ్‌ను మరింత పెంచేవిధంగా నగర పోలీసులు శాంతిభద్రతలను మరింత పటిష్టంగా ఉంచుతున్నారన్నారు. నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం అంబర్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన ఈస్ట్‌జోన్ డి.సి.పి. కార్యాలయాన్ని రాష్ట్ర మంత్రివర్యులు విచ్చేసి,లాంఛనంగా ప్రారంభించారు. ఈ సంర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ కాస్మోపాలిటన్ సిటీ అయినందునిక్కడ టూరిజం,ఐ.టి. అన్ని ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సి.సి. కెమెరాల టెక్నాలజీవల్ల నేరగాళ్లను త్వరగా పట్టుకోవడం జరుగుతుందని, వారికి పోలీసులంటే భయం పెరిగిందని,పోలీస్ స్టేషన్‌కు సహాయంకోసం వచ్చే వారికి అండగా నిలబడాలన్నారు. నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రసంగిస్తూ ఈస్ట్ జోన్ డి.సి.పి. నూతన కార్యాలయం ప్రారంభవంవల్ల తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ జోన్‌కు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, 1982లో ఏర్పాటు చేసిన ఈ జోన్ అప్ట్లో బషీర్‌బాగ్‌లోని సి.పి. కార్యాలయం బిల్డింగ్ స్థలంలోనే కొనసాగేదని, ఆతర్వాత అక్కడ సి.పి. కార్యాలయాన్ని కట్టడంవల్ల డి.సి.పి. సెంట్రల్ జోన్ కార్యాలయం ఏర్పడిందని, ఆతర్వాత డి.సి.పి. ఈస్ట్ జోన్ ఆఫీసను అంబర్‌పేట్‌కు మార్చబడిందితప్పా,ఈ జోన్‌కు ప్రత్యేకంగా కార్యాలయం ఉండేదికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈస్ట్ జోన్ డి.సి.పి. కార్యాలయ భవనాన్ని నిర్మించుకునేందుకు తగిన నిధులను మంజూరు చేసిందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ,నేరాలను నివారించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని,శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటేనే,ప్రజలకు మంచి రక్షణ,వారి ఆస్తులకు తగిన రక్షణ ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంద ని,మహిళలకు రక్షణగా ఉన్నప్పుడు రాష్ట్రంలో కొత్తగా పెట్టుబడులు పెరుగుతాయన్నారు. నగర పరిధిలో రాత్రిపూట గస్తీని ముమ్మరం చేస్తున్నా మని, దానివల్ల నేరాలు చాలా మేరకు తగ్గుముఖం పట్టాయని, ఇంకా నాలుగు,ఐదు పోలీస్ స్టేషన్లను త్వరలో ప్రారంభించి,ప్రజలకు మరింత రక్షణను కలిగించేవిధంగా తమవంతు శాంతిభద్రతలను పరిరక్షిస్తామన్నారు. ట్రాఫిక్ విభాగంలోకూడ కొన్ని బిల్డింగ్స్ పూర్తి అయ్యాయని,ట్రాఫిక్ సమస్యలవల్ల ప్రజలు సకాలంలో తమ గమ్య స్థానాలకు వెళ్ళలేందుకుగాను, ఆపరేషన్ రోప్‌ను అమలు చేస్తున్నామని,ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తీసివేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి. వి. హనుమంతరావు, అంబర్‌పేట్ ఏమ్మెల్యే కాలేరు వెంకటేష్,సిటీ అడిషనల్ కమీషనర్ విక్రమ్‌సింగ్ మాన్,జాయింట్ సి.పి. జోయల్ డేవిస్,ఈస్ట్ జోన్ డి.సి.పి. బాలస్వామి, సౌత్‌జోన్ డి.సి.పి. స్నేహ మెహ్రా,ఎస్.బి.డి.సి.పి. చైతన్యకుమార్,టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర ,కార్పొరేటర్ విజయ్‌కుమార్ గౌడ్ ఇతర పోలీసు ఉన్నతాధికారులు,కిందిస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



: పలువురు ఆత్మీయ కుటుంబ సభ్యుల వివాహాలకు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి గురువారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.....

**మేజర్ న్యూస్ దుండిగల్**

## శతాధిక వృద్ధురాలి మృతికి సంతాపం



అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్ పేట వ్యాపారవేత్త కొత్తపల్లి మధుసూదన్ రావు మాతృమూర్తి శకుంతలా దేవి కాలం చేశారు. శతాధిక వృద్ధురాలైన ఆమె గురువారం తుది శ్వాసను విడిచారు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమీర్ పేటలోని వారి నివాసానికి వెళ్ళారు.శకుంతలా దేవి పార్థివ దేహంపై పూలమాలను వేసి నివాళులర్పించారు. అనంతరం తన సంతాపాన్ని తెలియజేశారు.మధుసూదన్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి,బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంత రావు,నాయకులు అశోక్ యాదవ్,ప్రవీణ్ రెడ్డి,గోపిలాల్ చౌహాన్,కూతురు నర్సింహ, కుల్వంత్ సింగ్,బలరాం తదితరులున్నారు.

## అంబర్‌నగర్‌లో పరిమితులు మించి నిర్మాణాలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అంబర్ నగర్‌లో ఇష్టానుసారంగా ప్రభుత్వ అనుమతులను పక్కనపెట్టి నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. స్థానిక చోటామోటా నాయకుల అండతో అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు.

## వివాహ వేడుకకు హాజరైన నాయకులు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ వెన్నెలగడ్డ నివాసులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుమ్మడి మధుసూదన్ రాజు కుమార్తె వివాహ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ వివాహ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## రేవంత్ బీజేపీ ఏజెంట్ అందుకే మాల అనే పదం లేకుండా చేశారు

**డాక్టర్. పబ్బతి శ్రీకృష్ణ. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు**



సైఫాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షమిఅక్తర్ ఏక సభ్య కమిషన్ చైర్మన్ తో చెప్పించి, తెలంగాణలో మాల అనే పదం లేకుండా చేసిన దుర్మార్గుడు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని డాక్టర ప్రబతి శ్రీకృష్ణ తీవ్రంగా విమర్శించారు. గురువారం బిర్లా మందిర్ సమీపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అయన మాట్లాడుతూ ఇటీవల నిజాంబాద్ ఎంపీ, గుండు అరవింద్ కుమార్ మాట్లాడుతూ త్వరలో రేవంత్ రెడ్డి బిజెపిలోకి వస్తాడని చెప్పడంలో సత్యం ఉందని మాలమహానాడు నమ్ముతొందన్నారు. ఆయన ఇచ్చిన 420 హామీలలో, కేవలం రెండు మూడు మాత్రమే అమలు అయ్యాయని, మిగతావి పెండింగ్ లో ఉన్నాయని. ప్రజలు ఇచ్చిన హామీలను నీలదీసి అడుగుతారని, మాల,మాదిగల మధ్య పంచాయతీ పెట్టిన రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి, నరేంద్ర మోడీ, అమిత్ షా లుఎం చెప్పినా తూచా తప్పకుండా పాటిస్తూ, కుల ఘనణ పేరుతో కోటి రూపాయలు నాశనం చేసారన్నారు. మాల జనాభాను అత్యంత తక్కువఅంకెల్లో చూపిస్తూ ఆశాస్త్రియ మైన పద్దతుల్లో ఎస్సీలను వర్గకరించిన రేవంత్ రెడ్డి, రాజ్యాంగ ఉల్లంఘన కు పాల్పడ్డారని మండిపడ్డారు. కచ్చితంగా రేవంత్ రెడ్డి మనవాది అని. గతంలో ఆయన అనేక సందర్భాల్లో మాట్లా డుతూ ప్రతి రెడ్డి 10 ఎకరాల పొలం కలిగి ఉండాలని చెప్పారని, ఆయన చెప్పినటువంటి మాటలు తెలంగాణ ప్రజలు మర్చిపోలేదన్నారు.కాంగ్రెస్ ను నమ్మిన మాలలు గెలిపించినా మాలలకు కాంగ్రెస్ చేతిలో వంచింప బడ్డామని వాపోయారు. దళితులను రేవంత్ రెడ్డి మూడు భాగాలుగా నరికి వేశాడని. రాబోయే అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు పెడితే దాన్ని మాల ప్రజాప్రతినిధులు కచ్చితంగా వ్యతిరేకించా లని. అసెంబ్లీలో ఉన్నటువంటి మాలలు కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ అడుక్కోకపోతే, ఓట్లు అడిగే అర్హత కోల్పోతారని, పబ్బతి హెచ్చరించారు.మాలల జనాబాను కుట్ర పూరితంగా తక్కువ చేసినటువంటి రేవంత్ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోయారన్నారు. ప్రజలు కాంగ్రెస్, బిజెపి పార్టీలకు స్థానిక ఎన్నికల్లో ఓట్లు వేయొద్దని కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామన్నారు.

# వెన్నెముక పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**హెల్తీ స్పైన్ సీఈఓ నరేష్ కుమార్ పగిడిమర్రి**

**హర్ హెల్తీ స్పైన్ స్పైనల్ హెల్త్ క్యాంపెయిన్ ఆవిష్కరణ**




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వెన్నెముక సమస్యల పట్ల మహిళకు అవగాహన అవసరం అని సీఎస్ఎస్ హెచ్, ఎన్స్యూర్ హెల్తీ స్పైన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు నరేష్ కుమార్ పగిడిమర్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 'హర్ హెల్తీ స్పైన్' ద్వారా అవగాహన కల్పిస్తూ భవిష్యత్‌లో ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడమే తమ ఉద్దేశమని చెప్పారు. ఎన్స్యూర్ హెల్తీ స్పైన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్-ఎస్‌హెచ్) 'హర్ హెల్తీ స్పైన్' పేరిట కొత్త క్యాంపెయిన్ ను గురువారం కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఆవిష్కరించినట్లు తెలిపారు. విరామం లేని పనితో మహిళలు తీవ్రమైన వెన్నెముక సమస్యలతో సతమతం అవుతున్నారని, ఇందులో ముఖ్యంగా పోస్చురల్ డిసార్డర్స్, వివిధ రకాల సమస్యలు పడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెముక సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రంలో వివిధ సంస్థల ప్రతినిధులు కిరణ్మయి పెండ్యాల, సంగీతారాణి గుమ్మి, వేదా సంపత్, సుష్మిత సుందర్, మృదుల కోరాడ, స్వప్న ఆరెల్లి పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌లో పెంచిన విద్యుత్ చార్జీలు, పేదల పాలిట పెనుభారం

**దళిత బహుజన పార్టీ, వడ్లమూరి కృష్ణ స్వరూప్**

సైఫాబాద్, మేజర్ న్యూస్: రాష్ట్రంలో విపరీతంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించి.. ప్రజలపై మోయలేని భారాన్ని నిలుపుదల చేయాలని దళిత బహుజన పార్టీ, వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ,ఎస్టీల గృహవాసాలకు 100 యూనిట్ల వరకు ఉచితంగా అందించే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడాన్ని కృష్ణ స్వరూప్ తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం చెల్లించాల్సిన నిధులు నేటికీ ఎన్డీఏ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడం సరైనది కాదన్నారు. దళిత వాడల సామాజిక ఆర్థిక పురోభి వృద్ధికి ఉద్దేశించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత వార్షిక బడ్జెట్లో



ఖర్చు చేయని నిధులను ఈ వార్షిక బడ్జెట్ నిధులలో సబ్ ప్లాన్ నిధులలో వారి అభివృద్ధి కోసం తక్షణమే నిధులు మంజూరు చేయాలని, గత ప్రభుత్వ హయాంలో రద్దు అయిన 27 దళితుల సంక్షేమ పథకాలను ప్రస్తుత ఎన్డీఏ రాష్ట్ర సర్కార్ పునరుద్ధరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి. చంద్రబాబు నాయుడు, డిప్యూటీ చీఫ్ మినిస్టర్ . విద్యుత్ శాఖ మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ వృత్తి. పీజీ ఇంజనీరింగ్. మెడికల్. లా.కళాశాల విద్యార్థుల ఫీజు రీయింబర్స్, విద్యార్థుల ట్యూషన్ ఫీజులు, స్కాలర్షిప్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT
AT : MALKAJGIRI
O.S. No. 144 of 2025

**BETWEEN : -**

Erenty Ramesh, S/o. Late Sri.E.Soma Narsaiah, Aged About: 55 Years, Occ: Business, R/o. H.No.4-115/12, Cheeryal Village, Keesara, Medchal Malkajgiri District.

**...PLAINTIFF**

**A N D**

1) Mandal Revenue Officer, Keesara
2) All Concerned

**...DEFENDANTS**

Whereas the above-namedPlaintiff has filed a Suit to declare that the plaintiff as the legal heir of DeceasedLate Sri. ERENTY SOMA NARSAIAH S/o LATE SRI. RAMAIAH and Smt. ERENTY VENKATA LAKSHMI W/o. Late Sri.ERENTY SOMA NARSAIAH and the above case is posted to 20 - 03 - 2025 for appearance.

Hence, if any person/s having any objections/ claims are hereby informed that you shall appear before the above Hon'ble Court on 20.03.2025 at 10.30 AM either in person or through your counsel, failing by which the court would proceed against you in your absence and matter would be heard ex-parte.

**// By Order of Court //**

**Sd/-**
**M/s. K. MURALI**
Advocate
Office: Rampally X Roads, Nagaram, Keesara,
**Cell No.9908845255**

## మహిళల కోసం ఒయాసిస్ ఫెర్టిలిటీ ఉచిత ఫెర్టిలిటీ అసెస్మెంట్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్: ఫెర్టిలిటీ సమస్యలు ఒక్క మహిళల బాధ్యత మాత్రమే కాదుబీ ఇది జంటగా పంచుకునే ప్రయాణం. అయితే, మహిళలు చాలా సందర్భాల్లో ఒంటరిగా ఈ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ ఈ అవగాహనను పెంచేందుకు, మగవారు మరియు ఆడవారి ఇద్దరికీ సమగ్ర సంరక్షణ అందిస్తోంది.మార్చి 1 నుండి 31 వరకు, ఒయాసిస్ ఫెర్టిలిటీ భారతదేశంలోని అన్ని కేంద్రాల్లో ఉచిత ఫెర్టిలిటీ అసెస్మెంట్‌ను అందిస్తోంది. ఇందులో ఉచిత ఏ ఎమ్ హెచ్ పరీక్ష (సిఫారసు చేయబడితే) మరియు ఇతర కీలక ఫెర్టిలిటీ పరీక్షలు ఉంటాయి.15 ఏళ్ల అనుభవంతో, ఒయాసిస్ ఫెర్టిలిటీ ఇప్పటి వరకు 1,00,000 పిల్లల జననంలో సహాయపడింది. కాపా ఇన్ విట్రో మెచ్యూరేషన్ , ప్రీఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్ , మైక్రో వంటి అత్యాధునిక చికిత్సలను అందిస్తోంది.మహిళల సంతానోత్పత్తి ఆరోగ్యం గురించి అవగాహన పెంచడానికి, వారికి సైన్స్ ఆధారిత పరిష్కారాలను అందించడానికి మేము కట్టుబడి ఉన్నాం" అని ఒయాసిస్ ఫెర్టిలిటీ కో ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జి రావు తెలిపారు.

# వేడిమిని తగ్గించడానికి చెట్లు నాటడమే పరిష్కారం

**గీతం సిపోజియంలో సూచించిన ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం**



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ ఉష్ణోగ్రత 2050 నాటికి 1.5 డిగ్రీల సెల్సియస్, 2100 నాటికి 2-4 డిగ్రీల సెల్సియస్లు పెరుగుతాయనే అంచనా ఉందని, ఈ అసాధారణ వేడిమిని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ తమకు వీలయినంతగా చెట్లు నాటడం ఒక్కటే పరిష్కారమని ఐఐటీ హైదరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం చల్లపల్లి సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం 'శక్తి, ఆరోగ్య సంరక్షణలో కొత్త సరిహద్దులు' అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు సింపోజియంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. స్కాలర్ సైంటిఫిక్ సహ-సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం శక్తి, ఔషధ రంగాల లోని ప్రముఖులను ఆహ్వానించి, ఈ కీలక రంగాలలో తాజా పురోగతులు, సవాళ్లపై లోతైన అవగాహనతో కూడిన చర్చలకు వేదికగా నిలిచింది. స్థిరమైన ఇంధన వనరుల అత్యవసర అవసరాన్ని ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం నొక్కి చెబుతూ,గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని, పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల ముఖ్యమైన సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. సాంప్రదాయ ఇంధనాలతో హైడ్రోజన్ ను అనుసంధానించడం యొక్క సాధ్యాసాధ్యాల గురించి ప్రొఫెసర్ చల్లపల్లి క్లిష్టమైన ప్రశ్నలను లేవనెత్తారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడతాన్ని తగ్గించడానికి సహజ వాయువు, ఇథనాల్ తో హైడ్రోజన్ ను కలపడం యొక్క తక్షణ అన్వేషణకు ఆయన మద్దతు ఇచ్చారు. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఏపీఐ-పరిశోధన-అభివృద్ధి రసాయన శాస్త్ర అధిపతి,ఉపాధ్యక్షుడు డాక్టర్ రాకేశ్వర్ బండిచర్ 'ఫార్మా ఆవిష్కరణల'పై కీలకోపన్యాసం చేస్తూ, ఔషధ రంగంలో ఆవిష్కరణల పరివర్తన పాత్రను వివరించారు. ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించడం,లక్ష్యంగా జెనరిక్ ఔషధాల వాడకం పెరగాలన్నారు. ప్రపంచ ఆరోగ్య పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని, మనదేశం కూడా అందులో కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రస్తుత పరిమాణంలో మనది మూడవ అతిపెద్ద ఔషధ మార్కెట్ అన్నారు. ప్రపంచంలో ఐదవ జెనరిక్ ఔషధం భారతదేశంలో తయారైందేనని, అభివృద్ధి చెందుతున్న దేశాలలో అవసరమైన ఔషధాల లభ్యతకు మనదేశం గణనీయంగా దోహపడుతోందని డాక్టర్ రాకేశ్వర్ తెలిపారు.

కృత్రిమ మేధస్సు (ఏఐ), ఔషధ ఆవిష్కరణ గురించి డాక్టర్ రాకేశ్వర్ మాట్లాడుతూ,ప్రాణాలను రక్షించే ఔషధాల అభివృద్ధిని వేగవంతం చేయడం లో జనరేటివ్ ఏఐ విప్లవాత్మక ప్రభావాన్ని ఆయన గుర్తించారు. ఏఐ-కనుగొన్న అణువుల కోసం ఒకటో దశ క్లినికల్ ట్రయల్స్ ప్రారంభించడం వంటి విజయాలను ఆయన ఉదహరించారు. రాబోయే విస్తారమైన ఉద్యోగ అవకాశాలను చెబుతూ, ఆవిష్కరణలకు శక్తివంతమైన సాధనంగా ఏఐని స్వీకరించాలని వర్ధమాన శాస్త్రవేత్తలు ఆయన సూచించారు. తొలుత, సైన్స్ డీన్ ప్రొఫెసర్ కొల్లూరు శ్రీకృష్ణ అతిథులను స్వాగతించగా, పర్యావరణ శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ ఉమాదేవి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ఇంధనం,ఆరోగ్య సంరక్షణలో ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంలో సాంకేతికత, సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు చర్య తీసుకోవాలని సూచిస్తూ సింపోజియం ముగిసింది.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE-CUM- XIV ADDL.JUDICIAL MAGISRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: Hayath Nagar
0.S. No. 148 of 2025

Between
Chintakunta Prasanthi and another
... Plaintiffs

AND
MD. Jameel Pasha and 2 others
......Defendants

NOTICE

To, D-3) All Concerned, WHEREAS the above named plaintiffs filed the above suit against you and 2 others for declaration to declare the plaintiffs are the absolute owners and possessors of the suit schedule property;

SCHEDULE PROPERTY

All that piece and parcel of land bearing plot No.39, admeasuring 200Sq.yards or 167.23Sq.mtrs, in Sy.No.61/A,AA, situated at Turkyamjal village and Grampanchayat, Hayathnagar Mandal, Ranga Reddy District, presently Abdhullapurmet Mandal, Ranga Reddy District, bounded by: North: Plot No. 40 South: Plot No.38 East: 30' wide Road West: Plot No.22

PLEASE take notice that the suit stands posted to 26.03.2025 for your appearance. If having any objections from anybody, you are required to appear before the Hon'ble Court on 26.03.2025 at 10-30 AM in person or through an Advocate; failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT //
Sd/-. M. RAM MURTHY, Advocate.
Office at plot No.3&13, Srilaxmi nagar colony, Mansoorabad, Hyderabad-68.
Mobile Nos.80195 62633, 77026 42343.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: L.B. NAGAR
OS No 1005 OF 2024

Between:
1. G. Suveera D/o. Late A. Durga@ A. Durgamani. 2. A. Sushma D/o. Late A. Durga@ A. Durgamani. 3. Supriya Sharma D/o. Late A. Durga@ A. Durgamani,
...Plaintiffs

AND
1. The Tahsildar, Medipally Mandal Revenue Office, Medipally Mandal, 2. All Concerned ...Defendants

To,
2. All Concerned

NOTICE

Please take notice that the above named Plaintiffs had filed the above Suit vide O.S. No. 1005 of 2024 to declare the Plaintiffs as legal heirs of the deceased Late A. Durga@ A. Durgamani W/o. A. Anjaiah who died on 13-04-2022 in respect of Suit Schedule of Property and Suit is stands posted to 17-03-2025. If any Person or Persons having any Objections or Claims. they may appear before the above Court on 17-03-2025 at 10.30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of the Plot No. 17/B in Sy. Nos. 73,74 & 75 admeasuring 100 Sq. yards or 83.6 Sq. Meters situated at Sri Sai Nagar, Medipall\ village and Gram Panchayat. Ghatkesar Mandal. Ranga Reddy District, under SRO Uppal. (now Medipally Village and Mandal. Medchal-Malkajgiri District) and hounded by: NORTH: WIDE ROAD SOUTH: Plot No. 18 EAST: Plot No. 17/A, WEST:Plot No. 17/C

(BY ORDER OF THE COURT)
K. S. ARUN KUMAR GOUD, ADVOCATE
Counsel for the Plaintiffs
Office at R/o. Plot No. 8, H. No. 8-2-704/B/8/1/201, Flat No. 201, 2nd Floor, Sai Enclave, Vaishnavas Tulips, Road No. 12, Banjara Hills, Hyderabad — 500 034,
Ph. No. 8125496204.

# మహిళా దక్షత సమితి కుంభమేళా

## శాస్త్ర, ఆధ్యాత్మికకత యొక్క పవిత్ర సమ్మేళనం అనే అంశంపై ఉపన్యాసం




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ చందానగర్ గంగారంలోని మహిళా దక్షత సమితి (ఎండీఎస్ )విద్యాసంస్థలు కుంభమేళాపై శాస్త్ర, ఆధ్యాత్మిక సమ్మేళనాన్ని ఆవిష్కరించాయి. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వక్త, రచయిత్ర అంజు పొద్దార్,ముఖ్య అతిథులుగా హిందీ ఆర్ట్స్ కళాశాల అధ్యక్షుడు షీల్ కుమార్ జైన్,రోగి సహాయత ట్రస్ట్ ట్రస్టీ విమలా బద్రుక హాజరయ్యారు. ముఖ్య అతిథుల రాకతో కార్యక్రమం ప్రారంభమైంది, వారికి ఎండిఎస్ అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్, శారదా గుప్తా, మున్నా జగేటియా సాదర స్వాగతం పలికారు. అనంతరం అతిథులను కళాశాల ప్రాంగణ సందర్శనకు తీసుకెళ్లారు. సంప్రదాయ దీపం వెలిగించడంతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం డాక్టర్ సరోజ్ బజాజ్ స్వాగతోపన్యా సం చేశారు.డాక్టర్ బజాజ్ తన ప్రసంగంలో, ఎండిఎస్ విద్యా సంస్థలను పరిచయం చేశారు. ఇటువంటి సాంస్కృఎతిక, విద్యా కార్యక్రమాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విమలా బద్రుకా తన ప్రసంగంలో, కళాశాలలోని అద్భుతమైన సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఉజ్వల భవిష్యత్తు కోసం వారి చదువులపై దృాఎష్టి పెట్టాలని కోరారు. షీల్ కుమార్ జైన్ మహా కుంభమేళాకు హాజరైన తన వ్యక్తిగత అనుభవాన్ని పంచుకున్నారు, ఇది లోతైన ఆధ్యాత్మిక జీవితాన్ని మార్చే ప్రయాణంగా అభివర్ణించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి అంజు పొద్దార్ చేసిన ఉపన్యాసం హైలైట్ గా నిలిచింది. ఆమె కుంభమేళా యొక్క శాస్త్రీయ ఆధ్యాత్మిక కోణాలను అందంగా మిళితం చేసింది, ఈ పురాతన ఆచారం లోతైన మతపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉండటమే కాకుండా




ఆకర్షణీయమైన శాస్త్రీయ అంతర్దృాఎష్టులను కూడా అందిస్తుంది, ముఖ్యంగా మానవ ఆరోగ్యం శ్రేయస్సుపై దాని ప్రభావం గురించి.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాదళ్ నూతన కార్యవర్గం ఎన్నిక

- శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మహనీయుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకుందాం
- బంజారా సహోదరుల అభివృద్ధికి ముందుకు సాగుదాం
- బంజారాదళ్ నూతన అధ్యక్షులు పాతులోతు రామ కోటి నాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాదళ్ సర్వ సభ్య సమావేశం తెలంగాణ రాష్ట్ర సేవా లాల్ సేన అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా బోడ గన్నా నాయక్, ఇస్లావత్ చందు నాయక్, అధ్యక్షులుగా పాతులోతు రామకోటి నాయక్, ఉపాధ్యక్షులుగా నేనావత్ సూర్య నాయక్, కేతావత్ అమర్సన్ నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్‌గా నేనావత్ రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా రాత్లావత్ భరత్ లాలల్ నాయక్, కోశాధికారిగా భూక్య రామా నాయక్, సహాయ కార్యదర్శిగా రమావత్ రవి నాయక్, కార్య నిర్వాహక కార్యదర్శిగా కరంటోత్ రమేష్ నాయక్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ కమిటి అధ్యక్షులు రామకోటి నాయక్ మాట్లాడుతూ దేశంలో దాదాపు 20 కోట్ల మంది బంజారాల ఆరాధ్య దైవంగా పూజించే శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవలాల్ మహారాజ్ అందరిని ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్, అనే నినాదంతో ఒక తాటిపై నడిపించి జీవన విధానాన్ని బోధించిన సమాజాకి, ఆధ్యాత్మిక యోధుడు అని కొనియాడారు. ఆ మహానాయుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ఒక తాటిపై ఉంటు బంజారా సహోదరుల అభివృద్ధి కోసం పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. తమపై నమ్మకంతో ఎన్నుకున్న బంజారా సహోదరులందరికి ఎళ్ల వేళలా అందుబాటులో ఉంటు, కమిటి సభ్యులమంతా సమిష్టి కృషి ద్వారా సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల అధ్యక్షులు, సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గ కమిటికి శుభాకాంక్షలు తెలిపారు.

## అకౌంటెంట్' నిర్వచనంలో 'కాస్ట్ అకౌంటెంట్' చేర్చాలి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గత నెల ఫిబ్రవరి 13 న ప్రవేశ పెట్టిన ఆదాయవు పన్ను బిల్లును స్వాగతిస్తున్నామని 'ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్' తెలిపింది. ఇది భారతదేశంలో ఆరు దశాబ్దాల నాటి ప్రత్యక్ష పన్నుల వ్యవస్థను సరళీకృా ఎతం చేయడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా గుర్తిస్తున్నామని అన్నారు. ఈ మేరకు గురువారం హిమాయత్ నగర్ లోని ఐ సి ఎం ఎ ఐ (ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా) భవనంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఎంఏ'స్ లు డాక్టర్ లావణ్య కందుకూరి, డాక్టర్ వి ఎస్ ఎన్ మూర్తి, విజయ్ కిరణ్ అగస్టా, లావణ్య కెవిఎన్ లు పాల్గొని మాట్లాడారు.'ఆదాయవు పన్ను బిల్లు 2025' ను పరిశీలించేందుకు లోక్సభ సెలెక్ట్ కమిటీకి మెమొరాండం సమర్పించాం. అందులో 'అకౌంటెంట్' నిర్వచనంలో 'కాస్ట్ అకౌంటెంట్' ను చేర్చాల్సిన అవసరాన్ని సూచిస్తుందన్నారు.ఈ సందర్భంగా ఐసీఎంఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్పర్సన్ సీఎంఏ డాక్టర్ లావణ్య కందూరి మాట్లాడుతూ ... 2025 ఆదాయ పన్ను బిల్లును స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇది సులభతర వ్యాపారానికి, పన్ను చెల్లింపుదారులకు




అనుకూలమైన పన్ను వ్యవస్థను అభివృాఎద్ధి చేయడానికి ప్రభుత్వ నిబద్ధతను స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. వికసిత్ భారత్2047 లక్ష్యాన్ని సాకారం చేసేందుకు అంకితభావంతో కృా ఎషి చేస్తున్నామన్నారు. ఆదాయ పన్ను బిల్లు 2025లోని సెక్షన్ 515(3)(బీ) ప్రకారం.. 'అకౌంటెంట్' నిర్వచనంలో 'కాస్ట్ అకౌంటెంట్'ను చేర్చాలని లోక్సభకు సమగ్రమైన మెమోరాండం సమర్పించామని తెలిపారు. 2013 కంపెనీల చట్టం ప్రకారం అంతర్గత ఆడిటర్లుగా అర్హత పొందామన్నారు. కంపెనీల చట్టం 2013 ప్రకారం.. సీఎంఏలు అంతర్గత ఆడిటర్లుగా గుర్తింపు పొందారు. ఇది వారి అంతర్గత నియంత్రణలు, ప్రమాద మూల్యాంకనం, ఖాతాలు ఫైనాన్స్ పట్ల ఉన్న అవగాహనను అంగీకరిస్తుంది. వివిధ రాష్ట్ర చట్టాల ప్రకారం సీఎంఏలు ప్రామాణిక ఆర్థిక ఆడిట్ నిర్వహిం చే అధికారం కలిగి ఉన్నారు. వీరు సూక్ష్మ విశ్లేషణలో నిపుణులు.. తద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టాన్ని నివారించేందుకు ఆదా యవు పన్ను విభాగంలో పని చేసే ప్రత్యేక సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. సుప్రీం కోర్టు సివిల్ కేసు 29 (2021) లో పేరా 27 లో పేర్కొన్న ప్రకారం.. సీఎంఏలు సమర్థంగా సంకల నం చేయగల సామర్థ్యం కలిగి ఉంటారు. 2025 ఆదాయవు పన్ను బిల్లు, సెక్షన్ 515(3)(బీ) లోని 'అకౌంటెంట్' నిర్వచనంలో సీఎంఏలను చేర్చాలి. ఈ కార్యక్రమంలో ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి సీఎంఏ ఖాజా జలాలుద్దీన్, ఐసీఎంఏఐ కేంద్ర మండలి సభ్యులు సీఎంఏ డాక్టర్ కేసీహెచ్ ఏవీఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బాలిక చదువుకు డాక్టర్ కోట నీలిమ సాయం




అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజన్ దాసారం బస్తీకి చెందిన బాలిక చదువుకు కష్టమొచ్చింది.బర్త్ సర్టిఫికెట్ లేదని బడి యాజమాన్యం ఇంటికి పంపింది. కూలినాలి చేసుకొని బ్రతికే తల్లిదండ్రులకు ఏం చేయాలో తెలియక ఆ ఆడపిల్లను ఇంటి దగ్గరే ఉంచారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ చలించిపోయారు.ఆ బాలిక విద్యకు తన వంతు సాయం చేసి తల్లిలాంటి మనసును చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే సనత్ నగర్ డివిజన్ దాసారం బస్తీకి చెందిన అశోక్ మమత దంపతుల కూతురు శ్రీవిద్య.ఏడాది క్రితం ఆమెను ఓ ప్రైవేటు పాఠశాలలో చేర్పించారు.బాలికకు బర్త్ సర్టిఫికెట్, ఆధార్ లేదని పాఠశాల యాజమాన్యం ఇంటికి పంపించేశారు.అప్పటి నుంచి బాలిక ఇంటి వద్దనే ఉంటోంది.విషయం తెలుసుకున్న డాక్టర్ కోట నీలిమ బాలిక దయనీయ స్థితిపై సత్వరమే స్పందించారు.చదువుకోవాలనే ఆ ఆడబిడ్డ కలను సాకారం చేసేందుకు ముందడుగు వేశారు.బాలిక ఏ పాఠశాలలో చదువుకోవాలని ఆశించిందో అదే పాఠశాల యాజమాన్యంతో మాట్లాడి శ్రీవిద్యను చేర్పించారు.దీంతో అశోక్ మమత దంపతులు డాక్టర్ కోట నీలిమకు రుణపడి ఉంటామన్నారు.ఆమె చేసిన సాయానికి ధన్యవాదాలను తెలియజేశారు.

## నూతన ఎమ్మెల్సీలను సత్కరించి శుభాకాంక్షలు

### కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల లో ఘన విజయం సాధించిన .భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్ - ఆదిలాబాద్ - మెదక్ - నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డా. అంజిరెడ్డి చిన్నమైల్, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ మల్క కొమరయ్యలకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో వారిరువురిని మర్యాద పూర్వకంగా కలిసిన లచ్చిరెడ్డి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెవైఎం సెక్రటరీ పవన్‌రెడ్డి, నాయకులు కిషోర్, డివిజన్ బిజెవైఎం కార్యదర్శి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కమలం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం..

### ఘనంగా వేడుకలు.. నినాదాలు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. వెలువడిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో బీజేపి పార్టీ అభ్యర్థులు కొమరయ్య, అంజిరెడ్డి విజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆ పార్టీ నేతలు,కార్యాకర్తల్లో ఉత్సాహం వెల్లువిరిసింది. ఈ మేరకు ఆ పార్టీ రహ్మత్‌నగర్ డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ ఆద్వర్యంలో గురువారం రహ్మత్‌నగర్ కూడలిలో విజయోత్సవ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. సీనియర్ నేతలు బంగారు ప్రశాంత్, కొలను సత్యనారాయణ, ప్రేంకుమార్, కుంబాల గంగరాజు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పఠాకులు కాల్చుతూ, ఒక్కరికి ఒక్కరు స్వీట్లు తినిపించుకుంటు బీజేపి పార్టీ జిందాబాద్, మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ రాబోవు రోజులు ఇక బీజేపి పార్టీదే అని ఉద్ఘాటిస్తు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా అలాగే తెలంగాణలో కిషన్ రెడ్డి లాంటి ప్రజా శ్రేయస్సుకోరే నాయకల కారణంగా నేడు ఏ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జిరిగిన కమలం వికసిస్తుంది అన్న నిజాన్ని ఎవ్వరు కాదనలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు దర్శనం నగేష్ , రాజేష్ , సంజీవ, శ్రీనివాస్ రెడ్డి, రాఖేష్ యాదవ్, రామకృష్ణ , విశాల్ సింగ్, లక్క మహేష్ , సౌభాగ్య లక్ష్మీ , శైలజ, శ్యామ్, రాబిన్, ప్రశాంత్, షహనాజ్ బేగం, షేర్ ఆలం, అహ్మద్, రాంబిరాదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయంతో మౌలాలిలో సంబరాలు

## భవిష్యత్తులో తెలంగాణలో బిజెపిదే అధికారం : కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలలో మూడింట, రెండిటిని భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడం నిజంగా చారిత్రాత్మకమని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. గురువారం మౌలాలి డివిజన్ ఓల్డ్ సఫిల్ గూడ దర్గా దగ్గర విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి ఆమె మిఠాయిలు తినిపించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే దానికి నేటి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మూడు స్థానాలకి గాను, ఒక్క స్థానం కూడా గెలుచుకోలేకపోవడం ఆ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న తీవ్ర వ్యతిరేకత ను తెలియజేసిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందనే దానికి ఇది ఓ శుభ సంకేతమన్నా రు.తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించిన పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు , సహకరించిన తెలంగాణ ప్రజలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఈ ఎన్నికల్లో మ గెలుపొందిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఆమె శుభాకాంక్షలు అందజేశా రు. ప్రజలతో మమేకమై బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించిన కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో బీజేపీ ఓబీసీ నాయకుడు కిరణ్ , ఎస్సీ మోర్చా నాయకుడు మహేష్, డివిజన్ సెక్రెటరీ రమణ, జహంగీర్, బండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా గవ్వల భరత్ కుమార్ నియామకం

- నియామక పత్రాన్ని అందజేసిన ఆర్ కృష్ణయ్య
- రాజ్యాధికారం కోసం పోరాడాలి
- పల్లె పల్లెలో బీసీ సంఘాలు ఏర్పడాలి
- సమర్థులకే సంఘం పదవులు ఇవ్వాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయాలు, భవిష్యత్తు ఎన్నికలకు పునాదులుగా మారుతాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు బషీర్బాగ్, ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడి నియామక సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై బీసీ నేతలను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో జాతీయ యువజన అధ్యక్షుడిగా పని చేసిన భరత్ కుమార్ ను తిరిగి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ప్రధాన ప్రాంతాలైన ఖమ్మం, వరంగల్ ,కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో దాదాపు 100కు పైగా కుల సంఘాలతో సుదీర్ఘ సమావేశాలు నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రేసులో 20 మందికి పైగా అభ్యర్థులు ఉండగా , వారిలో సమర్థుడు ,అంకితభావంతో ఉద్యమాన్ని నడిపించే శక్తి కలిగిన గవ్వల భరత్ కుమార్ ను అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఉద్యమాల ద్వారానే రాజ్యాధికారం వస్తుందని, దానికోసం మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహించాలని కోరారు. పల్లె పల్లెలో బీసీ సంఘాలు ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. కొత్త బీసీ నాయకులను తయారు చేయాలని, వారి ద్వారానే బీసీల అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. లక్షలాది మందితో బీసీ సభలు పెట్టి చట్టసభల్లో రిజర్వేషన్లను సాధించినట్లు తెలిపారు. బీసీలు ముఖ్యమంత్రులుగా పనిచేసిన యూపీ బీహార్ రాజస్థాన్ వంటి రాష్ట్రాలలో లేని పథకాలు తెలుగు రాష్ట్రాలలో పెట్టించానని అన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులు సాధించిన విజయాలు తన ఉద్యమ ఫలితమేనని అన్నారు. ఈ ఫలితాలు తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో మార్పులకు నాంది పలుకుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గువ్వల భరత్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నాయకులు ఇరువురిని గజమాలతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం గవ్వల భరత్ కుమార్ మాట్లాడుతూ.. 50 శాతానికి పైగా ఉన్న బీసీ జనాభా కు సేవ చేసే అవకాశము లభించిందన్నారు. 40 ఏళ్ల ఆర్ కృష్ణన్న ఉద్యమాలతో ఎందరో బీసీల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. బడుగుల ఐకాన్ గా ఆర్ కృష్ణయ్య నిలిచారని కొనియాడారు. అన్ని జిల్లాలలో బీసీ ఆఫీసులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో అగ్రకుల, బీసీ నాయకులకు ఇక్కడి నుండే బీఫాములు అందిస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా భరత్ కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నేతలు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, ఆళ్ల రామకృష్ణ, మోడీ రాందేవ్, మట్టా జయంతి గౌడ్ ,పగిళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్ట బద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలుపు

## హర్షం వ్యక్తం చేసిన పాతురి సుధాకర్ రెడ్డి



సైఫబాద్, మేజర్ న్యూస్: ఉత్తర తెలంగాణలో కీలకమైన కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ నియోజకవర్గ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్క కొమురయ్య, చిన్నమ్మాయి అంజిరెడ్డి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులుగా అఖండ విజయం పొందిన సందర్భంగా, బిజెపి రాష్ట్ర నాయకులు, పాతూరి సుధాకర్ రెడ్డి ఎమ్మెల్సీ లకు గురువారం శుభా కాంక్షలు తెలిపారు. బిజెపి మోడీ నాయకత్వంలో, నీతి నిజాయితీ నిష్కలంక పాలనకు మరోసారి మైలురాయిగా నిలిపిన తెలంగాణ ప్రజలకు పాతురి కృతజ్ఞతలు తెలిపారు. అవినీతి అక్రమాల కాంగ్రెస్ పాలనపై విసుగుతో అఖండ విజయాన్ని అందించిన తెలంగాణ సంబంధిత నియోజకవర్గాల ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలన్నా రు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అలవికానీ వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను మోసగించిన కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి నాయకత్వం. విఫలం అయినందుకు విద్యావంతులు, ఉపాధ్యాయులు, బిజెపి అభ్యర్థులకు విజ య మందిచ్చా రని, కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అండగా ఉండి బిజెపిని అభ్యర్థులకు గెలిపించాలని తెలంగాణ ప్రజలను ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ, నరేంద్ర మోడీ నాయకత్వ నాయకత్వం పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్న సకలజనులు. భారతదేశంలో సకల జన హితం ప్రయోజనం, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి కొరకు, ఆది అంతులేని భారతీయ సంస్కృతి లక్షల సంవత్సరాల హిందూత్వ రక్షణ కొరకు 2014 నుండి భారతదేశంలో బిజెపి నరేంద్ర మోడీ శకన్ని ఆరంభించిన దేశ ప్రజలు. లౌకిక సెక్యురిజం ముసుగులో దేశాన్ని దేశ ప్రజలను, దేశాన్ని అన్ని రంగాల్లో, హిందుత్వన్ని విధ్వంసం దగా చేసిన కాంగ్రెస్, కమ్యూనిస్టు పిల్ల ప్రాంతీయ పార్టీల రాహుల్ గాంధీ నాయకులకు శంకరగిరి మాన్యాలు పట్టి స్తున్న దేశ ప్రజలన్నారు.

# రూ 22 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని సాధుల్లానగర్ చిల్లా దగ్గర నుండి షఫీ నగర్ మసీద్ వరకు రూ. 22 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులను గురు వారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ కాలనీవాసులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లా డుతూ...గత ఆరు నెలల క్రితం స్థానికులు వినతి మేరకు ఈ రోడ్ పనులు చేపట్టానని చెప్పారు. మౌలాలి చౌరస్తా కు వెళ్లడానికి స్థానికులు ఉపయోగించే రహదారి అయిన చిల్లా -మసీదు రోడ్డు కంకర తేలి చాలా దయనీయ పరిస్థితుల్లో ఉందని, ఇది బీటీ రోడ్డు అని ,దీనిని సీసీ రోడ్డు చేయాల్సిందిగా స్థానిక మైనారిటీ నాయకుడు ఎంఏ ఖుద్దూస్ తనను కొరగా, జీహెచ్ఎంసీ అధికారులకు ప్రతిపాదనలు పంపి నిధులు తీసుకుని రావడం జరిగిందని చెప్పారు. నాణ్యత ప్రమాణాలతో సాధ్యమైనంత త్వరగా ఈ రోడ్ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయ కుడు ఖుద్దూస్,రజాబ్, అలీ ,లత, మహేష్ పాల్గొన్నారు.

# ప్రజావసరాల కోసం కేటాయించిన భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు : కమిషనర్ ఎన్ వసంత




జవహర్ నగర్, మేజర్న్యూస్ః ప్రజావసరాల కోసం కేటాయించిన భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎన్ వసంత హెచ్చరించారు. కార్పోరేషన్లోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 673లో అక్రమంగా లే -అవుట్ చేసి పాతిన హద్దురాళ్లను గురువారం టిపిఎస్ అధికారులు సిబ్బంది చేత తీసివేయించారు. ఈసందర్భంగా కమిషనర్ వసంత మాట్లాడుతూ... ఉన్నతాధికారులు జవహర్నగర్లోని ప్రభుత్వ స్థలాలను ప్రజా అవసరాల కోసం అలాట్ చేసి మున్సిపల్కు అప్పగించారన్నారు. సర్వే నంబర్ 673లోని 4 ఎకరాల స్థలాన్ని బృహత్ పట్టణ ప్రకృతి వనంకు కేటాయించినట్లు తెలిపారు. వనంకు కేటాయించిన భూమిలో కొందరూ గుర్తు తెలియని వ్యక్తులు హద్దురాళ్లు పాతి లే-అవుట్ చేసినట్లు గుర్తించి తొలగించామన్నారు. తొలగించిన హద్దురాళ్లను మున్సిపల్ వాహనంలో కార్యలయానికి తరలించినట్లు చెప్పారు. అలాట్మెంట్ అయిన భూములను కాపాడుతామని, వాటికి ఫెన్సింగ్ వేసి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామని పేర్కొన్నారు. నర్సరీకి ప్రహరి నిర్మిస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిపిఎస్ స్రవంతి, జూనియర్ అసిస్టెంట్ పాండు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు అన్ని రంగాల్లోనూ ముందున్న మహిళలు.. ఉప కమిషనర్ వంశీకృష్ణ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మూసాపేట డివిజన్ లో మహిళ సమాఖ్య సంఘాల సభ్యులకు వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు మూసాపేట సర్కిల్ ఉప కమిషనర్ వంశీకృష్ణ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ వంశీకృష్ణ మాట్లాడుతూ స్త్రీలు సాధించిన విజయాలను గుర్తించి, గౌరవించడంతో పాటు మహిళా సమానత్వాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటాము అని అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు సాధికారత, సమానత్వం శక్తిని చాటి చెప్పేందుకు ప్రత్యేకంగా ప్రపంచవ్యాప్తంగా మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం జరుపుకుంటారన్నారు. అలాగే మహిళలు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు. అదేవిధంగా సమాజానికి మూలస్తంభం మహిళలు క్రీడలు, విద్య, వ్యాపారరంగాల్లో కూడ ముందుకు వెళ్ళాలి అలాగే మహిళలకు భద్రత ముఖ్యమని అంశంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో మూసపేట్ సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇంద్రసేన కమ్యూనిటీ ఆర్గనైజర్ మురళి మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# బీకే అపర్ణకు సత్కారం ..



ముషీరాబాద్,మేజర్న్యూస్ః శ్రీఆర్యాణి సకల కళలవేదిక జాతీయస్థాయి విశ్వశాంతి పురస్కార మహోత్సవాన్ని రవీంద్రభారతిలో నిర్వహించారు.సంగీత నాట్యగురువు బీకే అపర్ణను ఈ వేడుకలో ఘనంగా సత్కరించారు. అవిఘ్న, ఆర్యాణిత, అనుజ్ఞద్వైత పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపకులు డా.దూడపాక శ్రీధర్, వి.సముద్ర, మేకల హర్షిణి, ఠాగూర్ సురేశ్ డా.వైరాగ్యం ప్రభాకర్ అతిథులుగా హాజరయ్యారు.

# మహిళలు విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి

## అంబేద్కర్ వర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి,

## ఫిట్ ఇండియాలో భాగంగా అంబేద్కర్ వర్సిటీ లో..కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ అవగాహన కార్యక్రమం







హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు –క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగానిర్వహిస్తున్న ఫిట్ ఇండియాలో మహిళల క్రీడా వారోత్సవాల్లో భాగంగా డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో వాకో ఇండియా, కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ సంయుక్తంగా కిక్ బాక్సింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని స్త్రీలు, బాలికలకు : హక్కులు, సమానత్వం, సాధికారత అనే అంశంపై ప్రసంగిం చారు. ఆమె మాట్లాడుతూ మహిళలు, బాలికలకు సమాజంలో హక్కులు, సమానత్వం, సాధికారత చాలా అవసరమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన భాగస్వామ్యం కలిగి ఉండాలని, వారి హక్కులను గౌరవించాలని, శారీరకంగా, మానసికంగా,వేధింపులకు గురిచేయరాదని పేర్కొన్నారు.ప్రజా స్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవి ద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో కిక్ బాక్సింగ్ లో బంగారు పతక విజేతగా నిలిచిన ప్రవీణ్ కుమార్ డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థి కావడం, ఇదే వేదికపై ప్రవీణ్ కుమార్ ను సన్మానించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమం లో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సి. రామాంజనేయులు; ప్రధాన కార్యదర్శి ఎం. మహిపాల్, కోచ్ సురేష్ పాటిల్, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశం పాల్గొన్న 10 మంది క్రీడాకారులు, యూజీసీ డెబ్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ. పల్లవీ కాబ్డే, విశ్వవిద్యాలయ మహిళా విభాగ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ. మేరీ సునంద; డా. కె.శ్రీదేవి, డా. రజనీ, డా. ప్రమీలా కేతావత్, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా సుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

- విజేతలకు సర్టిఫికెట్లు, షీల్డ్లు అందజేసిన సినీ నటుడు సుమన్
- ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కొలిశెట్టి సంజయ్‌కుమార్
- సంజయ్‌కుమార్‌కు టోర్నమెంట్ జ్ఞాపికను అందజేసిన సుమన్
- మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతి ఒక్కరు నైపుణ్యత సాధించాలి : కొలిశెట్టి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఎల్బీనగర్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో వద్ద ఫౌండర్ చైర్మన్ ఇస్కొ అండ్ వివెన్‌కెవి టోర్నమెంట్ డైరెక్టర్ వి. నరేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సనీ నటుడు, కరాటే బ్లాక్ బెల్ట్ సుమన్ తల్వార్ హాజరై గెలుపొందిన విధ్యార్ధులకు సర్టిఫికెట్లు, షీల్డ్స్, సుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 అందించారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ను నటుడు సుమన్, టోర్నమెంట్ డైరెక్టర్‌నరేందర్ లు శాలువా కప్పి టోర్నమెంట్ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి తరాల మెరుగైన జీవితం కోసం, రేపటి తరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి విధ్యార్ధి ప్రతి రోజు ఉదయం కాసేపు యోగ, కరాటే (మార్షల్ ఆర్స్ట ) లో నైపుణ్యత సాదించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా ద్వారా ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత చేకూరుతుందని, మార్షల్ ఆర్ట్ ష ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండడం ద్వారా మనం ఎంచుకున్న గోల్స్ ను సాధించగలుగుతామని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా నరేందర్ ఆధ్వర్యంలో వేల మంది విధ్యార్ధులు మార్షల్ ఆర్ట్స్ లో నైపుణ్యత సాదించడం హర్షణీయమని, దేశ విదేశాల్లో నిర్వహించిన మార్షల్ ఆర్స్ట పోటీలలో వివెన్‌కెవి విధ్యార్ధులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని గుర్తు చేశారు. స్టేడియంలో సుమన్ తల్వార్ లెజెండ్రి 2025 కప్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిం




నందుకు నరేందర్, ఇస్కొ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యకరమంలో భారత్ సేవా సహకార ఫోరం ఫౌండర్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, కరాటే రాజు, కొత్త కురుమ శివకుమార్, వారుణ్ డెవలపర్స్ సిఎండి రమేష్ నాయుడు, క్రియేటివ్ విజువలైజర్, మల్టీ మీడియా ప్రొఫెషనల్ సిహెచ్. శ్రీనివాస్, ఛీఫ్ ఆర్గనైజర్స్ ఎం. నర్సింగ్, కె. గణేష్, వి. సంతప్‌కుమార్, వివిధ పాఠశాలల విధ్యార్ధులు పాల్గొన్నారు.

# సిమెంట్ బార్కెట్స్‌ను తొలగించండి








హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ లోని హైవే కాలనీలో జీహెచ్‌ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై సైకిల్ ట్రాక్ అని వేసి కాలనీలోకి రాకుండా చాలా ఇబ్బందికరంగా మారిన సైకిల్ ట్రాక్ లైన్, ఫుట్ పాత్ పై పెడుతున్న దెబ్బల, తోపుడుబండ్ల వలన చాలా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పాటు రోడ్డుపై ఉన్న బిల్లింగ్ లకు ఎలాంటి పార్కింగ్ స్థలం లేకపోవడం కారణంగా వాహనాలు రోడ్డు పైనే పార్క్ చేయడంతో పాటు కాలనీకి రావడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. రోడ్డు పైన నిర్మించిన సైకిల్ ట్రాక్ వలన రోడ్డుపై ట్రాఫిక్ జామే తప్ప ఎలాంటి లాభం లేదన్నారు. సరైన పార్కింగ్ లేని బిల్డింగ్ లో షా హౌస్ హోటల్, రెస్టారెంట్లు, లాడ్జిలు, వ్యాపారస్తుల షాపులకు వచ్చే కస్టమర్లకు సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్డుపైన పార్క్ చేస్తున్నారు. కాబట్టి వెంటనే సంబంధిత ట్రాఫిక్ పోలీస్, జిహెచ్‌ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన భూగర్భ డ్రైనేజీ లైన్లు కూడా నూతనంగా నిర్మించుకుందామని తొందరలోనే సమస్యను పరిష్కరించుకుందామని వారు తెలియజేసిన కాలనీలోని మిగతా సమస్యలు కూడా దిశలవారీగా కృాఎషి చేసుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ యాదవ్, రవి, హరీష్ రెడ్డి, సాగర్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానము, అడ్డిక్మేట్ ఆలయ అర్చకులు తూప్రాణి లక్షణాచార్యులు వివాహ మహోత్సవానికి అడిషనల్ కమిషనర్ కృాఎష్ణవేణి , రీజినల్ జాయింట్ కమిషనర్ ఇంచార్జ దేవదాయ శాఖ రామకృాఎష్ణారావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు .వీరు ఇరువురు 2017 లో విడుదలైన జీ.వో 577 ఆలయ అర్చక, ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకై ఎంతో కృాఎషి చేశారని జే.ఏ.సీ. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాందూరి కృాఎష్ణమాచారి గుర్తు చేశారు. అర్చక, ఉద్యోగులు సర్వదా కృాఎతజ్ఞులమని వారి రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు కొడకండ్ల శ్రీధర్ ఆచార్యులు, కార్య నిర్వహణ అధికారి పి.లక్ష్మారెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పి. ప్రభాకర్ రావు , పరాశరం రవీంద్ర ఆచార్యులు కన్వీనర్ జే ఏ.సీ., అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్, గ్రేటర్ అధ్యక్షులు బండారి జగపతి తదితరులు పాల్గొన్నారు

# మార్చ్ 8న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ విందు

## - ఆప్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులూ అఫ్జల్ సలీం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మార్చ్ 8 న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఆప్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులూ అఫ్జల్ సలీం తెలిపారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ .. ముస్లిం సోదరులంతా ఉపవాసాలు చేసేవారితోపాటు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలవారు పాల్గొనటానికి ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో మతతత్వ విద్వేషపూరిత చర్యలు సర్వసాధారణం అవుతున్న ఇలాంటి సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ ఇఫ్తార్ విందు నిర్వహించడం ఆదర్శప్రాయమైన ఉదాహరణ అని అభివర్ణించారు. మత సామరస్యాన్ని బలోపేతం చేయడంలో చాలా దోహదపడే గొప్ప ఇఫ్తార్ విందు లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆప్ మహిళా విభాగం నాయకురాలు నర్సింగ్ యమునా గౌడ్, డాక్టర్స్ విభాగం నాయకురాలు లక్ష్య నాయుడు, మైనారిటీ విభాగం నాయకులూ అజీమ్ బేగ్, షాబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రయ విక్రయాలు లేక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం




జీడిమెట్ల మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో క్రయ విక్రయాలు లేక రిజిస్ట్రేషన్ కార్యాలయం వెలవెలబోతోంది. యల్.ఆర్.యస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఆన్ లైన్ లో చూపించడం వలన రిజిస్ట్రేషన్ లు జరుగడంలేదు. యల్.ఆర్.యస్ దరఖాస్తు చేసుకొని 75 శాతం డబ్బులు కట్టి ఉంటేనే రిజిస్ట్రేషన్ లు జరుగుతాయని ఆన్ లైన్ లో చూపిస్తుందని క్రయ విక్రయా దారులు అయోమయంలో పడ్డారు. ఒకవేళ కొనుగోలు చేసిన ప్లాటు ఏఫ్.టి.యల్ ఉందా, బఫర్ జోన్ లో ఉందా, కాలువలో ఉందా కూడ తెలియదు. ఒకవేళ కొన్న తదుపరి ప్రోసీడింగ్ ఆర్డర్ రానిచో విక్రయదారుడు నగదు తిరిగి ఇస్తాడని చాలామంది అనుమానపడుతున్నారు. ఈ విషయమై సంబంధిత జిహెచ్‌ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చినచో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది. లేనిచో క్రయవిక్రయాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పష్టమైన హామీ ఇవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

# ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌కు నవరత్న హోదా




హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్సీ) కు ప్రతిష్టాత్మకమైన నవరత్న హోదా ను భారత్ ప్రభుత్వం మంజూరు చేసింది. రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేస్తున్న ఈ సంస్థకు నవరత్న హోదా రావడం కీలకమైన ఘట్టం. రైల్వే మౌలిక వసతుల అభివృాఎద్ధికి నిధులు సమకూర్చడంలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుంది. 1986 డిసెంబర్ 12న వంద శాతం ప్రభుత్వ యాజమాన్య సంస్థగా స్థాపితమైంది. భారతీయ రైల్వేల విస్తరణ, ఆధునీకరణకు నిధులు సమకూర్చే కీలక సంస్థగా ఎదిగింది. 1993లో ఇది కంపెనీల చట్టం ప్రకారం పబ్లిక్ ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్ గా, 1998లో ఆర్బీఐ చట్టం ప్రకారం ఎన్బీఎఫ్సీ గా, 2010లో ఎన్బీఎఫ్సీ-ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్బీఎఫ్సీ-ఐఎఫ్సీ) గా గుర్తింపు పొందింది. 2018 మార్చిలో మినీ-రత్న క్యాటగిరీ- హోదా లభించింది. 2021 జనవరిలో కంపెనీ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయ్యింది. అప్పట్లో ఐపీఓ ధర రూ. 26 ఉండగా, ప్రస్తుతం ఇది రూ. 140 వద్ద ట్రేడ్ అవుతుంది. రూ. 26,600 కోట్లకు పైగా ఆదాయంతో రూ. 6,400 కోట్లకు పైగా నికర లాభం ఆర్జించింది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ భారతీయ రైల్వేల రోల్లింగ్ స్టాక్ నిధుల సమీకరణలో కీలక పాత్ర పోషిస్తూ.. దాదావు 80 శాతం నిధులు సమకూర్చింది. భారతీయ రైల్వే మౌలిక వసతుల అభివృాఎద్ధి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఈ గుర్తింపు మాకు మరింత ప్రేరణను అందించిందన్నారు. భారతీయ రైల్వేల కోసం నిధుల సమీకరణే కాకుండా శక్తి ఉత్పత్తి, ప్రసార వ్యవస్థలు, గనులు, ఇంధనం, బొగ్గు, గిడ్డంగులు, టెలికాం, హాస్పిటాలిటీ వంటి రంగాల్లో కార్యకలాపాలను విస్తరిస్తుందన్నారు. రైల్వే మౌలిక వసతుల ప్రాజెక్టులకు అతి తక్కువ ఖర్చుతో కూడిన ఫైనాన్సింగ్ సొల్యూషన్లు అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. రైల్వే వ్యవస్థ ఇప్పుడు భారీ మూలధన వ్యయం దశలో ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా ఉన్న భారత్లో రవాణా, గూడ్స్, ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు రైల్వేలు కీలకమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అమృాఎత్ కాల్ నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారత్ కు అవసరమైన మౌలిక వసతుల అభివృాఎద్ధిలో మరింత కీలకంగా మారనుందని చెప్పారు.

# మానవ సేవే - మాధవ సేవ

## బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి




బోరబండ, మేజర్‌న్యూస్ ; బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని సిటి కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి. రవిశేఖర్ రెడ్డి అన్నారు. ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్న దృష్ట్యా బాటసారుల దాహార్తి, ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంము దృష్ట్యా విద్యార్థుల దాహార్తిని తీర్చడానికి రవిశేఖర్ రెడ్డి తన స్వంత ఖర్చులతో వెంగళరావు కాలనీ వాసులు, కాలనీ యూత్ అసోసియేషన్ వారితో కలిసి వెంగళరావు నగర్ చౌరస్తా వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. దాహార్తిని తీర్చడానికి ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. కార్యక్రమములో కాలనీ వాసులు నాగేశ్వరరావు, బాలాజీ అశోక్, కుటుం బరావు, సారంగారావు, సంఘ సేవకుడు మాచర్ల పీటర్ పాల్, పాపారావు వెంగళరావు నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ సభ్యులు నాగ రాజు, నాళం రాజు, మారగాని రవి కిరణ్, భరత్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చ్ 13 నుండి 19 వరకు యువజనోత్సవాలు

- వరల్డ్ రోటరాక్టు డే సందర్భంగా యువజనోత్సవాలు
- రోటరీ క్లబ్ అఫ్ భాగ్యనగర్ యూత్ చైర్మన్ టి. విజయకాంత్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :వరల్డ్ రోటరాక్టు డే సందర్భంగా మార్చ్ 13 నుండి 19 వరకు రెండు తెలుగు రాష్ట్రాలలో యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని ప్రముఖ ఇంద్రజాలికుడు, రోటరీ క్లబ్ అఫ్ భాగ్యనగర్ యూత్ చైర్మన్ టి. విజయకాంత్ వెల్లడించారు. ఈ మేరకు బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో టి. విజయకాంత్ మాట్లాడుతూ.. మార్చి 13న వరల్డ్ రోటరాక్ట్ డే సందర్భంగా మద్యం, గంజాయి మరియు పొగాకు అనేవి యువత ఎక్కువగా ఉపయోగించే మూడు మాదకద్రవ్యాలను దూరం చేయడానికి, మంచి ఆహారాలు, క్రమం తప్పకుండా వ్యాయామం మరియు క్రీడలతో జీవితానికి ఆరోగ్యకరమైన విధానాన్ని ప్రోత్సహించడానికి అవగాహనా శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. వీటితోపాటు యువతులకు సాధికారతపై సదస్సులు, మురికి వాడలలో పౌష్టికాహారం పై అవగాహనా కార్యక్రమాలు, పిల్లలకు మ్యాజిక్, క్రీడలు, సాంస్కృాఎతిక టాలెంట్ షో లు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి రోజు 13 న హైదరాబాద్, నిజాం కాలేజ్ యోగ, ట్రెడిషనల్ గేమ్స్ నిర్వహిస్తున్నామని ఇందులో హై కోర్ట్ కౌన్సిల్ చైర్మన్ ఏ నరసింహ రెడ్డి, ఓయూ ఫీజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డా. రాజేష్ కుమార్ ప్రారంభిస్తారని, రెండవ రోజు 14 న హైదరాబాద్, చింతల్ లోని జీడిమెట్ల పారిశ్రామిక వాడలో మహిళా కార్మికుల తో మహిళా సాధికారత పై సదస్సు నిర్వహిస్తున్నామని, మూడవ రోజు 15 న మురికి వాడలలో పౌష్టికాహారం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నాలుగవ రోజు 16 న యువజన అవగాహనా సదస్సు, వికలాంగులతో టాక్ షో హిమాయత్ నగర్ లో నిర్వహిస్తున్నామని, ఐదు వ రోజు 17 న శంషాబాద్ లో పారిశ్రామిక సదస్సు , ఆరవ రోజు ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు లో యూత్ టాలెంట్ షో, ఏడవ రోజు 19 న హైదరాబాద్ హిమాయత్ నగర్ సరిగా పాలస్ లో ముగింపు సభ ఉంటుందని ఇందులో రోటరాక్టు ఆర్టిస్ట్ ఏరియా క్లబ్ ప్రారంభం తోపాటు మ్యాజిక్ షో లు, సినీ ఆర్టిస్టులతో ప్రదర్శనలు ఉంటాయని, ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. ద్వారకానాథ్ పాల్గొంటారని టి. విజయకాంత్ తెలిపారు. ఈ సమావేశంలో రోటరీ క్లబ్ భాగ్య నగర్ ఇమ్మీడియేట్ అధ్యక్షులు ఆదినారాయణ, పాస్ట్ ప్రెసిడెంట్ జి. సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, ఎగ్ బ్యాంకు ఫౌండర్ వాల్మీకి హరికిషన్, అవసరం ఫౌండేషన్ అధ్యక్షులు టి. కృాఎష్ణ మూర్తి, ఇలేగాంట్ కంపెనీ సీనియర్ డైరెక్టర్ పసువులేటి గోపాల్ సినీ ఆర్టిస్ట్ షాని సోలొమన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఆసక్తి గలవారు ఈ 9848061312 ఫోన్ నెంబర్ కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా కోరారు.

# పుల్లయ్య బాధితులకు న్యాయం చేయాలి

## మాజీ మంత్రి తలసాని



అమీర్ పేట,మేజర్ న్యూస్:చిట్టీల పేరుతో ప్రజలను మోసం చేసిన వుల్లయ్య బాధితులకు న్యాయం చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీసు అధికారులను ఆదేశించారు.సనత్ నగర్ లోని బికె గూడలో నివసించే వుల్లయ్య గత కొన్ని సంవత్సరాలుగా చిట్టీలను నడువుతూ ఇటీవల పరారీ అయ్యాడు.దీంతో వుల్లయ్య వద్ద చిట్టీలు కట్టిన సనత్ నగర్,దాసారం బస్తీ లకు చెందిన బాధితులు వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి తాము నిత్యం వివిధ రకాల పనులు చేసుకుంటూ చిట్టీలు కట్టామని,వుల్లయ్య నమ్మించి మోసం చేశాడని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సనత్ నగర్ సిఐ ఇతర పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులు అంతా పేద,మద్య తరగతి కుటుంబాలేనని వివరించారు.వీలైనంత త్వరగా వుల్లయ్యను పట్టుకొని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి,రాజేష్ ముదిరాజ్,పీయూష్ గుప్తా,ఆకుల రాజు,సాయి,కృాఎష్ణమూర్తి,తిమ్మప్ప,దిలీప్,మల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఆలయాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రతీఒక్కరు ఆలయాల అభివృాఎద్ధిలో భాగస్వాములు కావాలని కొలను లీడర్ నరసింహారెడ్డి అన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి నిజాంపేట్ లో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంభికా దేవి సమేత శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆలయంలో పానమట్టం చేయించుటకు 1 కిలో వెండిని నిజాంపేట్ కొలను లీడర్ నరసింహారెడ్డి దంపతులు ఆలయ కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
అల్వాల్, ఉప్పల్
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్‌ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఎమ్మెల్సీగా సిహెచ్ అంజిరెడ్డి గెలుపు అభినందనీయం

**• కొత్త భద్రులు బిజెపికి మద్దతు ఇచ్చారు • మొన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు • నిన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు • రాష్ట్రంలో ప్రత్యామ్నాయం బిజెపినే • రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయశక్తిగా బిజెపి • రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి**



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సిహెచ్ అంజిరెడ్డి గెలుపొందడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు. ఆదిలాబాద్-నిజామాబాద్ -కరీంనగర్- మెదక్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపొందారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ సిట్టింగ్ సీటులో విజయం సాధించడం మా బాధ్యతను మరింత పెంచిందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బిజెపి అభ్యర్థులు పట్టబద్రుల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కైవసం చేసుకోవడం పార్టీ బలాన్ని, ప్రజాదరణను మరోసారి స్పష్టంగా చాటింది. ఈ విజయాన్ని అందించిన తెలంగాణ మేధావులు, పట్టభద్రులంద˘రికీ, ఈ విజయం కోసం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు పేరుపేరునా హృాఎదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా మేధావులు మొదలుకుని అన్ని వర్గాలు, తెలంగాణ ప్రజలు బీజేపీ వైపే మొగ్గు చూపుతున్నారు. తెలంగాణలో బీజేపీ ఓ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిందనడానికి ఈ విజయం ఒక నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో అధికారపార్టీ, ప్రతిపక్ష పార్టీ ఎన్ని కుట్రలు చేసినా, అసత్య ప్రచారాలతో బురదజల్లే ప్రయత్నం చేసినా, తెలంగాణ ప్రజలు బీజేపీ వెంటే నిలబడ్డారు. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల బీజేపీ గెలవడం, మరోచోట ఉపాధ్యాయ సంఘం విజయం సాధించడం.. ప్రభుత్వం పట్ల పెరుగుతున్న అసహనానికి, బీజేపీ పట్ల పెరుగుతున్న ఆదరణకు ఓ ఉదాహరణ అని అన్నారు. బిజెపి అభ్యర్థులు మొన్న ఉపాధ్యాయ



ఎమ్మెల్సీ గెలుపొందుతే నిన్న పట్టభద్రుల ఎమ్మెల్సీ గెలుపొందడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నుయం బిజెపియే అన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్నిక జరిగినా బిజెపిది విజయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ బాధ్యతను నెరవేర్చేందుకు రాజీలేని పోరాటం చేస్తాం. ఈ విజయంలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరో సారి మనస్ఫూర్తిగా రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి కృాఎతజ్ఞతలు తెలిపారు.

# మాంసాహారులకు అత్యుత్తమ మైనది మధూస్ హెర్బల్ చికెన్

## యన్.యం.ఆర్.ఐ.డైరెక్టర్ డాక్టర్ యస్.బి.బర్బుద్దే



హైదరాబాద్, మేజర్ న్యూస్: యాంటీబయాటిక్స్ లేకుండా వినియోగదారులకు సురక్షితమైన ,రుచికరమైన పోషకాలతో కూడిన చికెన్ అందించటానికి మధూస్ హెర్బల్ చికెన్ వారు చేస్తున్న కృాఎషి అభినందనీయమని ఐసిఎఆర్-నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ యస్.బి.బర్బుద్దే అన్నారు.గురువారం ఉదయం హైదరాబాద్ లోని ఐసిఎఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లో జరిగిన మధూస్ హెర్బల్ చికెన్ ప్రారంభం గా జరిగిన సాంకేతిక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆకలి సూచికలో 125 దేశాలలో భారతదేశం 111 వ స్థానంలో ఉండటం భారత జనాభా యొక్క పోషక అవసరాలను పెంచాల్సిన అవసరాన్ని సూచిస్తుందని అన్నారు.మాంసంతో సహా జంతు ఆధారిత ఆహారాలు ప్రోటీన్,విటమిన్ మరియు ఖనిజ అవసరాలను తీర్చడంలో సహాయపడతాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు.మాంసం ఉత్పత్తి,ప్రోసెసింగ్ మరియు వినియోగ సాంకేతికత ల ద్వారా ఆధునిక వ్యవస్థీకృాఎత మాంసం రంగం అభివృాఎద్ధికి సంస్థ చేస్తున్న కృాఎషిని,వివిధ కార్యకలాపాల గురించి కూడా ఆయన వివరించారు.వ్యవసాయ వ్యాపార ఇంక్యుబేటర్ ప్రిన్సిపల్,సైంటిస్ట్ మరియు పిఐ డాక్టర్ యం.ముత్తు కుమార్ పరిశుభ్రమైన మాంసం ఉత్పత్తి యొక్క ప్రాముఖ్యత ,విలువ జోడింపు ,పశువుల సరఫరా గొలుసులో వ్యవస్థాపకులు మరియు స్టార్టప్ లకు అందుబాటులో ఉన్న అవకాశాలపై ప్రజంటేషన్ ఇచ్చారు.ఇంక్యుబేషన్ కార్యక్రమం ద్వారా వారందరికీ మద్దతు లభిస్తుందని ఆయన తెలియచేసారు.విలువలతో కూడిన వ్యాపారం చేయటం తన నైజం అని ప్రజలకు ఆరోగ్యకరమైన చికెన్ అందించటానికి అనేక ప్రయోగాల అనంతరం ఈ హెర్బల్ చికెన్ ను అందుబాటులోకి తెచ్చామని మధూస్ హెర్బల్ ఫార్మ్స చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ వసంతు మధుసూదన్ రెడ్డి అన్నారు.ఇందుకు విశేష కృాఎషి చేసిన పివి నరసింహారావు వెటర్నరీ యూనివర్సిటీ పౌల్ట్రీ రీసెర్చ్ స్టేషన్ హైదరాబాద్ ప్రొఫెసర్ గుర్రం.శ్రీనివాస్ మరియు ముఖ్యంగా మాకు సలహాలు సూచనలు ఇస్తూ మాకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన ఐసిఎఆర్-యన్ యం ఆర్ ఐ డైరెక్టర్ డాక్టర్ యస్.బి.బర్బుద్దే గారికి అలాగే సైంటిస్ట్ డాక్టర్ ముత్తు కుమార్ గారికి ఆయన ధన్యవాదాలు తెలియచేసారు. మధూస్ హెర్బల్ చికెన్ పెంచే విధానం యాంటీబయాటిక్స్ లేకుండా ఫైటో బయాటిక్స్ తో కూడిన మూలికల సమాహారంతో పూర్తి శాఖాహరం ఇస్తూ ఎలా మధూస్ హెర్బల్ చికెన్ తయారు చేస్తున్నది అలాగే ఐసిఎఆర్-యన్ యం ఆర్ ఐ నిబంధనలకు అనుగుణం గా చేస్తున్న ప్రాసెసింగ్ విధానాన్ని గురించి మధూస్ హెర్బల్ చికెన్ సి ఈ ఓ యస్.వి.రామప్రసాద్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఎంతో ఆరోగ్యకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు మేధావులు ,విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# మీషో ఫుట్‌వేర్ విభాగాన్ని విస్తరించిన ప్రముఖ బ్రాండ్లు

సోమాజిగూడ/మేజర్ న్యూస్ : భారతదేశపు ప్రముఖ ఇ-కామర్స్ మార్కెట్ప్లేస్ మీషో, రిలాక్సో గ్రూప్, పారగాన్, లిబర్టీ బ్రాండ్లను తన ఫుట్వేర్ విభాగంలో ప్రవేశపెట్టడం ద్వారా మరో కీలక ముందడుగు వేసింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యంతో, లక్షలాది మంది వినియోగదారులకు నమ్మకమైన బ్రాండ్లను అందుబాటులోకి తెచ్చే అవకాశం కల్పించబడింది. ప్రముఖ బ్రాండ్లతో భాగస్వామ్యం ద్వారా మీషో, ముఖ్యంగా టైర్-2, టైర్-3 మార్కెట్లలో వినియోగదారులకు అధిక నాణ్యత కలిగిన బ్రాండెడ్ పాదరక్షలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి కట్టుబడి ఉంది. ఇక్కడ వినియోగదారులు సౌకర్యం, మన్నిక వంటి అంశాలను ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తారనీ తెలిపారు.మహ్వా, భటపారా, సుపాల్, నుజ్విద్ వంటిత్వరగా అభివృాఎద్ధి చెందుతున్న టైర్-3 నగరాల్లో ఈ బ్రాండ్ల పాదరక్షలకు పెరుగుతున్న డిమాండ్ స్పష్టంగా కనిపిస్తోంది.ఫుట్వేర్ మార్కెట్లో మీషో ప్రభావంమీషో తన మీషో మాల్ విభాగాన్ని విస్తరిస్తున్నందున, వినియోగదారుల షాపింగ్ అలవాట్లు, వారి అభిరుచులు ఎలా మారుతున్నాయో లోతైన అవగాహనను పొందుతోంది. ఫుట్వేర్ విభాగం ప్రధానంగా బ్రాండ్ నమ్మకం, నాణ్యతపై ఆధారపడి ఉంటుంది. అందుకే వినియోగదారుల అంచనాలు అందుబాటును సమతూకం చేస్తూ, మీషో మరింత విభిన్న శ్రేణి ఉత్పత్తులను అందించేందుకు ప్రయత్నిస్తోంది. మీషోతో కలిసి రిలాక్సో, పారగాన్, లిబర్టీ బ్రాండ్లు తమ వ్యాపార పరిధిని మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించుకుంటున్నాయి. ఈ భాగస్వామ్యంతో, 2025లో ఫుట్వేర్ విభాగంలో గణనీయమైన వృాఎద్ధి నమోదవుతుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

# వివాహిత అదృశ్యం





హయత్ నగర్, మేజర్ న్యూస్: భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఓ వివాహిక చిన్న కూతురుతో అదృాఎశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుంట్లూరు గ్రామం రావినారాయణరెడ్డి కాలనీకి చెందిన గుమ్మడి ఆశ భర్త స్వామి కూలి పని చేసుకునేవారు. ఈనెల 5వ తేదీ న రాత్ర సమయంలో ఆశ ఇంస్టాగ్రామ్ లో చాటింగ్ చేస్తుండడానికి గమనించిన భర్త వివరాలు అడగడంతో సమాధానం చెప్పలేదు. దీంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. స్వామి తన భార్య ఆశను తీసుకుని అంజనాద్రి నగర్ కాలనీ లో ఉండే తన చెల్లి రజిత వాళ్ళ ఇంటిద ఇంటి వద్ద వదిలి వెళ్లాడు. ఆరోజు రాత్ర 9:30 సమయంలో రజిత తన అన్నకు ఫోన్ చేసి ఆశ తన కూతురుతో కలిసి రావినారాయణరెడ్డి కాలనీలోని వారి ఇంటికి వెళ్ళిందని చెప్పింది. కానీ ఇంటికి చేరలేదు. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికి నా ఆచూకీ లభించలేదు. స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం




హయత్ నగర్, మేజర్ న్యూస్: గుర్తు తెలియని ఓ వ్యక్తి మృాఎతి చెందిన సంఘటన హయత్ నగర్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెంకు ఎదురుగా సూర్య వంశీ కాలనీ దగ్గర జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యోయో హోటల్ ప్రక్కన గుర్తు తెలియని ఓ మగ వ్యక్తి చనిపోయి పడి ఉన్నాడు. స్థానికులు 100 కాల్ చేయగా, పోలీసు వారు అక్కడికి వెళ్లి గమనించి చూడగా గుర్తు తెలియని మగ వ్యక్తి అందాజగా 40 సంవత్సరాలు ఉన్నాడు. అతను బ్లూ మరియు వైట్ లైన్స్ గల షాటు, లైట్ పింక్ షర్ట్ దుస్తులు వేసుకొని ఉన్నాడు. ఇతనిని చూడడానికి బిక్షగాడిలా కనిపిస్తున్నాడు. ఈ విషయమై కేసు నమోదు చేసి మృాఎతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ మార్చురీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## భారతదేశంలోకి విస్తరించిన జెంటియం క్యాపిటల్ ఆరోగ్య సంరక్షణ, శక్తి, రక్షణ రంగాల్లో 5 బిలియన్ పెట్టుబడి ప్రణాళిక

Gentium Capital
Right finding and right sizing business solutions

సోమాజిగూడ/మేజర్ న్యూస్: గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ సంస్థ జెంటియం క్యాపిటల్ ఎల్ఎల్పి భారత మార్కెట్లో భారీగా విస్తరిస్తోంది. పూణేలో తన మొదటి కార్యాలయాన్ని ప్రారంభించిన సంస్థ, ఆరోగ్య సంరక్షణ, శక్తి, రక్షణ రంగాల్లో రాబోయే ఐదేళ్లలో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది.భారతదేశ వృాఎద్ధిపై గట్టి నమ్మకం జెంటియం క్యాపిటల్ మేనేజింగ్ భాగస్వామి అభిషేక్ బాల్ మాట్లాడుతూ, భారతదేశం వేగంగా అభివృాఎద్ధి చెందుతోంది. పరిశ్రమల పర్యావరణ వ్యవస్థ అభివృాఎద్ధి, మధ్య తరగతి విస్తరణ వంటి అంశాలు నూతన పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నాయి. అందుకే, ఆరోగ్య సంరక్షణ, శక్తి, రక్షణ రంగాల్లో మన దృాఎష్టిని కేంద్రీకరించాము అని పేర్కొన్నారు.భారతదేశ ఆరోగ్య సంరక్షణ రంగం పెరుగుతున్న ఆసుపత్రి నెట్వర్క్ (100 బిలియన్), టెలిమెడిసిన్ (6 బిలియన్), వైద్య పర్యాటకం (రెట్టింపు వృాఎద్ధి) కారణంగాపెద్ద అవకాశాలను అందిస్తోందన్నారు. 50% పెట్టుబడిని ఆరోగ్య రంగానికి కేటాయించాలని జెంటియం లక్ష్యంగా పెట్టుకుంది. 5-7 సంవత్సరాల వ్యవధిలో 9-11 రాబడిని అందుకోవాలని ఆశిస్తోంది.జెంటియం క్యాపిటల్ పునరుత్పాదక ఇంధన, రక్షణ రంగాలపై కూడా ఆసక్తి చూపుతోంది. పునరుత్పాదక ఇంధన మార్కెట్ 2030 నాటికి 100 బిలియన్కి చేరుకునే అవకాశం ఉంది (ప్రస్తుత విలువ 22 బిలియన్). సంవత్సరానికి 30% వృాఎద్ధి నమోదవుతుందని సహ వ్యవస్థాపకుడు లక్ష్మీ తెలిపారు.భారతదేశ రక్షణ రంగం ఏవియానిక్స్, ఎలక్ట్రానిక్స్, రాడార్ వ్యవస్థలు వంటి అధునాతన ప్రాంతాల్లో ఏటా 22% వృాఎద్ధి నమోదు చేస్తోంది. ఈ అధిక-సంభావ్యత మార్కెట్లో నూతన కంపెనీలకు మద్దతు ఇవ్వడం మా ప్రధాన లక్ష్యం అని లక్ష్మీ తెలిపారు.


# చిలకలగూడా పోలీస్ స్టేషన్ పరిధి మద్యం మత్తులో స్నేహితుల మధ్య ఘర్షణ.. ఒకరు మృతి




సీతాఫలమండి, మేజర్ న్యూస్: మద్యం మత్తులో స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణలో ఒకరు మృతి చెందిన ఘటన చిలకలగూడా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్అనుదీప్ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ మహ్మద్‌గూడ, శ్రీనివాస్ నగర్ ప్రాంతాలకు చెందిన పాస్టం నగేష్, నర్సింగ్, శబరి, సాయికిరణ్‌లు స్నేహితులు. శుభకార్యాలలో బ్యాండ్ వాయించే నగేష్ (25) కు భార్య ఊర్వశి, కుమార్తెలు ఉన్నారు. ఈ నెల 5 వ తేదీన బ్యాండ్ బృందంతో కలిసి మల్కాజ్‌గిరి వెల్లిన నగేష్ తిరిగి సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకున్నాడు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మహ్మద్‌గూడలోని ఓ ఫంక్షన్‌కు వెల్లి రాత్రి 9 గంటలకు వచ్చాడు. అదే సమయంలో స్నేహితుల నుంచి ఫోన్ రావడంతో పది నిమిషాల్లో వస్తానని చెప్పి బయటకు వెళ్లాడు. స్నేహితులు నగేష్, నర్సింగ్, శబరి, సాయికిరణ్‌లు రాత్రి 9.30 గంటలకు పార్సిగుట్టలోని ఓ వైన్ షాపులో మద్యం సేవించారు. మహమ్మద్‌గూడలోని ముత్యాలమ్మ ఆలయం వద్దకు వచ్చి మద్యంతో పాటు గంజాయి సేవించారు. ఈ క్రమంలో పచ్చబొట్టు వ్యవహారంపై నగేష్, శబరిల గొడవ జరగడంతో నర్సింగ్ కలుగజేసుకున్నాడు. ఈ నేపథ్యంలో క్షణికావేశానికి గురైన నర్సింగ్ అందుబాటులో ఉన్న కర్రతో నగేష్‌పై దాడి చేశాడు. తల, ముఖంపై విచక్షణ రహితంగా కొట్టడంతో నగేష్ తీవ్ర రక్తపుగాయాలతో కిందపడిపోయాడు. పరిస్థితి గమనించిన శబరి, సాయికిరణ్‌లు అపస్మా రకస్థితిలో పడున్న నగేష్‌ను సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. అర్ధరాత్రి దాటిన తరువాత సమాచారం అందుకున్న మృతుని కుటుంబస భ్యులు గాంధీ ఆసుపత్రికి వెళ్లి విగతజీవిగా పడున్న నగేష్‌ను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించి, మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. మృతుడు నగేష్ తండ్రి యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, నిందితుడు నర్సింగ్‌తో పాటు మిత్రులు శబరి, సాయికిరణ్‌లను ఆదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని చిలకలగూడా ఇన్స్పెక్టర అనుదీప్ తెలిపారు.

# ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్








నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి కోమటికుంటలో వాసవి కన్స్ట్రక్షన్ 8, 9 బ్లాక్ ఎఫ్టిఎల్, బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలపై కొత్తగా వచ్చిన ఉన్నత స్థాయి అధికారులు ఎఫ్ టి ఎల్ మ్యావుల నందు డాటను వక్రీకరించి, తప్పుడు రిపోర్ట్ కలెక్టర్ కార్యాలయంలో సమర్పించడంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వాసవి, అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ వాసవి కన్స్ట్రక్షన్ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగం చేస్తూ చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లో ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణాలపై పోలీస్ కేసులు నమోదు చేయడం 8,9 బ్లాక్లందు నిర్మాణాలు చేపట్టొద్దని కలెక్టర్ పూర్తి వాస్తవాలతో ఎఫ్ టి ఎల్ పై ఉత్తర్వుల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని కోర్టు ఉత్తర్వుల ఉన్నందున దీన్ని ఆసరాగా చేసుకుని వాసవి కన్స్ట్రక్షన్ లాభం చేకూర్చడానికి 2019లో మ్యాప్స్ ఎఫ్.టి.ఎల్ కోఆర్డినేట్స్ మారుస్తూ, 2023లో ఇరిగేషన్ ఆఫీస్ కార్యాలయం కోసం తయారుచేసిన మ్యాప్ ని జతపరుస్తూ కలెక్టర్ కార్యాలయానికి సమర్పించడం చూస్తేనే, ఇరిగేషన్ అధికారులు 2023లో జరిగిన జాయింట్ సర్వే రిపోర్ట్ కి (ఏప్రిల్, సెప్టెంబర్) విరుద్ధంగా ఇవ్వడంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, సంబంధిత అధికారులపై, వాసవి కన్స్ట్రక్షన్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే వాసవి కన్స్ట్రక్షన్ 8, 9 బ్లాక్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని చెరువును పునరుద్ధరించి ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు, మాధవరావు, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## వోల్వో ఈసీ 380డీఎల్ యు.హెచ్.ఆర్ హై-రీచ్ ఎక్స్కవేటర్‌ను హైదరాబాద్‌లోని యునైటెడ్ సా సర్వీసెస్‌కు అందచేత




జీడిమెట్ల మేజర్ న్యూస్ : వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ (వోల్వో సిఈ) హైదరాబాద్‌లోని జీడిమెట్లలో యునైటెడ్ సా సర్వీసెస్ (యూఎ స్ ఎస్)కి హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్కవేటర్ ఈసీ 380డీఎల్ యు.హెచ్.ఆర్ ను అందజేసింది. వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఎత్తైన, అత్యంత అధునాతనమైన హై-రీచ్ కూల్చివేత యంత్రంగా ఈసీ 380డీఎల్ యు.హెచ్.ఆర్ ద్వారా కచ్చితత్వం, స్థిరత్వం, మెరుగైన ఆపరేటర్ భద్రతతో డిమాండ్ ఉన్న ప్రాజెక్టులలో వినియోగించుకునేలా తయారు చేశారు. ఈ కార్యక్రమంలో వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్, ఇండియా, సౌత్ అండ్ వెస్ట్ మార్కెట్ ఏరియా హెడ్ సాను జార్జ్, యునైటెడ్ సా సర్వీసెస్ ప్రతినిధి ఎస్ఎన్ వినోద్ కుమార్, ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ మోహన్ రామ నాథన్, ప్రముఖ స్ట్రక్చరల్ కన్సల్టెంట్ జాకీ అహ్మద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ (సిఈ) ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డిమిట్రోవ్ కృష్ణన్ మాట్లాడుతూ 380డీఎల్ యు.హెచ్.ఆర్ హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్కవేటర్ కూల్చివేత పరిశ్రమలో భద్రత, సామర్థ్యం కోసం కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోంది. ప్రతి అడుగులోనూ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూనే, ఆధునిక కూల్చివేత పెరుగు తున్న డిమాండ్లను తీర్చడానికి వ్యాపారాలను శక్తివంతం చేసే పరిష్కారాలను అందించేందుకు వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ అంకితభావంతో ఉందని వివరించారు. ఇండియన్ డెమోలిషన్ అసోసియేషన్ (ఐడిఏ) వ్యవస్థాపక ఛైర్మన్ మోహన్ రామనాథన్ మాట్లాడుతూ హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్కవేటర్లను స్వీకరించడం మా పరిశ్రమకు ఒక ముఖ్యమైన ముందడుగు అని అన్నారు. సురక్షిత మైన, మరింత స్థిరమైన భవిష్యత్తు కోసం ఇటువం టి వినూత్న యంత్రాలను స్వీకరించడం చాలా అవసరమని వివరించారు. యునై టెడ్ సా సర్వీసెస్ ప్రతినిధి ఎస్ఎన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ మా తాజా ప్రాజెక్ట్ కోసం ఈసీ380డీఎల్ యు.హెచ్. ఆర్ హై-రీచ్ డెమోలిషన్ ఎక్స్కవే టర్‌ను విని యోగించేందుకు వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్‌తో భాగస్వామ్యం చేసుకున్నందుకు సంతోషిస్తున్నామని అన్నారు. ఇది భారతదేశంలో నియంత్రిత కూల్చివేతకు గేమ్-ఛేంజర్ అని వ్యాఖ్యానించారు.

## ఫార్మా రైతులకు ఇచ్చి పట్టాలకు కబ్జా భూములు చూపించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 06): ఫార్మా సిటీలో భూములు కోల్పోయిన రైతులకు ఇచ్చిన పట్టాలకు కబ్జా చూపించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆకులమైలారం గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి తిరిగి సమస్యలపై సర్వే నిర్వహించారు. గ్రామంలో అనేక మంది నిరుపేదలకు ఇళ్లు లేవని, రేషన్‌కార్డులు, పెన్షన్‌లు, జిరో కరెంట్ బిల్లులు, ఫార్మా ఇళ్ల స్థలాలు, పీవోటి భూములు సమస్యలు సర్వే దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఇండ్ల మధ్యన రోడ్లపై మురుగు నీరు పారుతుందని, పంచాయతీ కార్యదర్శి ద్వారా సమస్య పరిష్కరించే విధంగా కృషి చేసినట్లు తెలిపారు. గ్రామాలలో సమస్యలను పరిష్కరించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుబ్బాక రాంచందర్, శాఖ కార్యదర్శి నోముల నర్సింహ, సభ్యులు గుండు మహేందర్, అచ్చన శివయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్ళికి జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ రూ.21వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 06): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ నీలా రెడ్యా దంపతుల కుమార్తె అశ్విని వివాహం గురువారం నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నీల, రెడ్యానాయక్ దంపతుల కుమార్తె అశ్విని వివాహానికి 21వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, హరిచంద్ నాయక్, మాజీ ఎంపీటీసీలు సక్రి, ప్రియా రమేష్, మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు, నాయకులు రవి, రాజా, శ్రీను, గోపాల్ ,రాజశేఖర్,బిక్కు, మల్లేష్, హిరా, రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరకాస్తుల రెగ్యులైజేషన్‌కు ఈనెల 31 తుది గడువు – ఎంపిడిఓ కుసుమమాధురి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (మార్చి 06):అనధికార లేఅవుట్లలో ప్లాట్లు కొని 2020లో వెయ్యి రూపాయల రుసుము చెల్లించి ఎల్ఆర్ఎస్‌కు దరకాస్తు చేసుకున్న వారందరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించినట్లు ఆమనగల్లు మండలపరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి తెలిపారు. దరకాస్తు దారుడు ఎల్ఆర్ఎస్ కింద 25శాతం రాయితీ రుసుము చెల్లించి అనధికార లేఅవుట్లలోని తమ ప్లాట్లను ఈనెల 31 లోగా రెగ్యులరైజ్ చేసుకోవాలని ఆమె కోరారు. ఈ మేరకు గురువారం ఎంపిడిఓ సంబంధిత వివరాలను వెల్లడిస్తూ ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలని కోరారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్ 06): తుక్కుగూడలో పర్యటనకు వచ్చిన మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించిన జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, కాంగ్రెస్ నాయకులు.